


వేగంగా ఆసుపత్రి నిర్మాణం పనులు

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
బుధవారం | 26 జూన్, 2024 | పేజీలు : 04

## వానాకాలం పంటల సాగుపై అవగాహన



కలెక్టర్ క్రాంతి వల్లూరు

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** అన్నదాతలకు సాగులో సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వ రైతు నేస్తం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. మంగళవారం కొండాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక భవనం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. రైతు భరోసా కార్యక్రమం ద్వారా ఆర్థిక చేయూత అందించే ఉద్దేశ్యంతో రాష్ట్ర స్థాయిలో విదివిదానాలను రూపొందిస్తున్నారు. అందులో భాగంగా ప్రథమంగా నేరుగా క్షేత్ర స్థాయిలోని రైతుల అభిప్రాయాలను సేకరించి ఏ విధంగా రైతు భరోసా కార్యక్రమం కింద ఆర్థిక చేయూత నిస్తే ఎక్కువ మంది రైతులకు లబ్ది చేకూరుతుందో వంటి అంశాలను క్షేత్రస్థాయిలోని రైతులతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు వీడియో కన్ఫరెన్స్‌లో మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా నేరుగా రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలచే అవగాహన కల్పించడంలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ రైతు నేస్తం కార్యక్రమం పేరు పైన ప్రతి మంగళవారం రైతు వేదికల్లో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. వానాకాలంలో వివిద పంటల సాగు విదానం చీడపీడల నివారణ ఎరువు యాజమాన్యం వంటి అంశాలపై జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ శాస్త్రవేత్తలచే వివిధ యూట్యూబ్ వీడియోలను ప్రదర్శించడంతో పాటుగా రైతులతో నేరుగా చర్చించి వారి సందేహాలను నివృత్తి చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. కొండాపూర్ రైతు వేదిక నందు నిర్వహించినటువంటి రైతు నేస్తం అవగాహన కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని , వ్యవసాయ అదికారులు గణేష్, ప్రతిభ వ్యవసాయ విస్తీర్ణాధికారులు రైతులు పాల్గొన్నారు.

# గుండుబా స్థావరాలపై పోలీసుల ఉక్కుపాదం






**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి :** గుండుబా రహిత జిల్లాగా మహబూబాబాద్‌ను తయారుచేసేందుకు ఎస్పీ సుదీర్ రామనాద్ కేకెన్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండలాలలో విస్తృతంగా దాడులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం మహబూబాబాద్ రూరల్ పోలీస్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చంద్రు తండా, సికింద్రాబాద్ తండా లోని గుడుంబా స్థావారాలపై రైడ్స్ నిర్వహించి 5 లీటర్ల గుడుంబా సీజ్ చేసి 500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. కురవి పోలీస్ స్టేషన్ పరిధిలోని స్టేషన్ గుండ్రాతిమడుగు గ్రామం లోని గుడుంబా స్థావారాలపై రైడ్స్ నిర్వహించి 250 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలోని కట్టుకలువ తండా లోని గుడుంబా స్థావారాలపై రైడ్స్ నిర్వహించి 10 లీటర్ల గుడుంబా సీజ్, 200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. గంగారాం పోలీస్ స్టేషన్ పరిధిలోని జంగాలపల్లి గ్రామం లోని గుడుంబా స్థావారాలపై రైడ్స్ నిర్వహించి 120 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. గూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని గుండెంగా గ్రామం లోని కొత్త తండా లో గుడుంబా స్థావారాలపై రైడ్స్ నిర్వహించిన గూడూరు పోలీసులు.20 లీటర్ల గుడుంబా సీజ్, 180 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. దానిని తయారుచేసినవారిపై కేసులు నమోదు చేసినట్లు, జిల్లాలోని ప్రతి మండలంలో రైడ్స్ జరుగుతూనే ఉంటాయని గుండుబా, మత్తు పదార్థాలు ఎవరు అమ్మినా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని ఎస్పీ అన్నారు.

# సామాన్యుడికి న్యాయం జరిగేలా పోలీసింగ్

ఎస్‌పి శ్రీ కిరణ్ ఖరే




**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జిల్లా పరిధిలో సామాన్యుడిని దృష్టిలో పెట్టుకొని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ ఉండాలని, ప్రజలకు మార్గదర్శకంగా ఉండాల్సిన పోలీసులు, అనైతిక చర్యలకు పాల్పడితే, క్రమశిక్షణ చర్యలతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే హెచ్చరించారు. జిల్లా పోలీసు అధికారులు శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవరించాలని, నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పోలీసుస్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని ఎస్పి ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఎస్పి పాల్గొని, మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న కేసుల్లో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌ను పెంపొందించి, కేసుల దర్యాప్తును పూర్తి చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ, తీవ్రమైన నేరాలకు సంబంధించిన కేసుల్లో విచారణను త్వరగా పూర్తిచేసి చార్జ్‌షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతీ కేసుకు సంబంధించి ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, లక్ష్యం నిర్దేశించుకుని విధులు నిర్వహించాలన్నారు. చోరీ కేసుల్లో అన్ని కోణాల్లో విచారణ చేసి చోరీలకు పాల్పడిన వారిని గుర్తించి సొత్తును రాబట్టాలన్నారు. ప్రతీ రోజు వాహనాల తనిఖీలు నిర్వహించాలని ఎస్పి పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని, జిల్లా పరిధిలో గంజాయి రవాణా దారులు, వినియోగదారులపై పటిష్ట నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని, చెడు పనులను ఎవరూ ప్రోత్సహించిన ఉపేక్షించేదిలేదని ఎస్పీ కిరణ్ ఖరే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి, కాటారం, సైబర్ క్రైమ్ డిఎస్పీ లు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, సుభాష్ బాబు, జిల్లా పరిధిలోని సిఐలు ఎస్సైలు పాల్గొన్నారు.



# రిజిస్ట్రేషన్‌లో పారదర్శకతను పాటించాలి

అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** రైతులకు సంబంధించిన భూముల రిజిస్ట్రేషన్ విషయంలో అధికారులు పారదర్శకతను పాటించాలని జనగామ జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ అన్నారు. మండల కేంద్రంలోని తహశిల్దార్ కార్యాలయాన్ని ఆయన మంగళవారం సందర్శించిన సందర్భంగా రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన స్లాట్లను,రికార్డులను పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ మాట్లాడుతూ ధరణి భూ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను పెండింగ్‌లో లేకుండా చూడాలని ఆదేశించారు. రైతులు రిజిస్ట్రేషన్ కొరకు స్లాట్ బుక్ చేసుకున్న వెంటనే రిజిస్ట్రేషన్ చేసి వారికి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్ యుగేందర్, ఆర్ఐ బలరాం, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బాలికల పాఠశాల సందర్శన

## ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు



**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** వర్ధన్నపేట మండల పరిధిలోని పలు గ్రామాలలో పర్యటన ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు మంగళవారం రోడ్డు మార్గంలో వెళుతూ ఆకస్మికంగా ప్రభుత్వ గిరిజన బాలికల పాఠశాలను సందర్శించారు. పాఠశాల స్థితిగతులను తరగతి గదులను, విద్యార్థుల భోజనశాలను పరిశీలించి బాలికలకు మరింత మెరుగైన విద్యను అందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విద్య రంగానికి పెద్ద పీఠం వేస్తుందన్నారు. ఈ సందర్భంగా వారి వెంట టీపీసీసీ లీగల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆబ్బిడి రాజిరెడ్డి, మండలాధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, ఏకలవ్య చైర్మన్ రాయపురం సాంబయ్య తో పాటు పాఠశాల సంబంధిత విద్యార్థినీలు పాల్గొన్నారు.

# అజరలో కార్డియో పల్మోనరీ, పునరావాస విధానాలపై సిఎంఇ



**ప్రజాపక్షం/హన్మకొండ :** అజర ఆసుపత్రిలో కార్డియో పల్మోనరీ, వెస్టిబ్యుల రిహాబ్ (పునరావాస) విధానాలపై సీఎంఈ(కంటిన్యూయింగ్ మెడికల్ ఎడ్యుకేషన్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు పల్మనాలజిస్ట్ డాక్టర్ ఆర్.సురేశ్, కార్డియాలజిస్ట్ డాక్టర్ షఫీ, అజర ఆసుపత్రి లీడ్ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ మమత పాల్గొన్నారు. పలు విభాగాలకు చెందిన ప్రముఖ వైద్యులు రోగుల సమస్యలను వివరించారు. ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బి.శివ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అజర ఆసుపత్రి ఎల్లప్పుడు రోగులకు ఉత్తమ వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి ఉందన్నారు. ఇలాంటి సీఎంఈ కార్యక్రమాలు వైద్యులకు నూతన సాంకేతికతను పరిచయం చేస్తాయని తెలిపారు. సీఎంఈ రోగులకు, వైద్యులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని, రానున్న రోజుల్లో ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడానికి ఆసుపత్రి సిద్ధంగా ఉందని ప్రతినిధులు తెలిపారు. అజర ఆసుపత్రి పునరావాస, ఫిజియోథెరఫీ సేవలు పొందడానికి ఆసక్తి ఉన్న వారు 9391009739 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

# పరామర్శ

**ప్రజాపక్షం/తొర్రూరు రూరల్ :** మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన చింతకుంట్ల యాకయ్య తండ్రి చింతకుంట్ల సాయిమల్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు జూలూరి జగన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పరామర్శించి, ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి దైర్యం చెప్పారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సాయిమల్లు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని, పార్టీ తరపున, ప్రభుత్వం తరపున పలు సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తామన్నారు. ముద్దం మ హబూబ్ రెడ్డి, మాచర్ల శ్రీనివాస్, మాచర్ల అరవిం ద్, కోటగిరి సంతోష్, గూడెల్లి సైదులు పాల్గొన్నారు.

# కొత్త చట్టాలపై పోలీసులకు శిక్షణ

**ప్రజాపక్షం/వరంగల్ క్రైం :** వచ్చే నెల ఒకటి నుంచి అమలు కానున్న నూతన చట్టాలపై పోలీసు అధికారులకు, సిబ్బందికి అవగాహన కల్పించడం కోసం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో కొత్త చట్టాలపై ప్రత్యేక శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా సెంట్రల్ జోన్ పరిధిలోని శాంతి భద్రతల విభాగానికి చెందిన పోలీసు అధికారులతో పాటు పలు విభాగాలైన ట్రాఫిక్, సీసీఎస్, సీసీ ఆర్పీ, స్పెషల్ బ్రాంచ్, ఐటీకోర్, సైబర్ క్రైం విభాగాలకు చెందిన పోలీసు అధికారులకు స్థానిక ఎల్‌బీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈ శిక్షణ తరగతులకు పోలీసు అధికారులు, సిబ్బంది విడతల వారిగా హాజరవుతున్నారు. రాష్ట్ర పోలీస్ శిక్షణ కేంద్రంలో ముందుగా శిక్షణ పొందిన అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిక్షణ తరగతుల్లో పోలీసు అధికారులకు కొత్త చట్టాలైన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం 2023 చట్టాలపై పూర్తి అవగాహన కలిగించడం జరుగుతోందని, ఈ నెల ఆరవ తేది నుండి ప్రారంభమైన ఈ శిక్షణ తరగతుల్లో ఇప్పటి వరకు 740మంది పోలీసు అధికారులు శిక్షణ పొందారు. ఈ శిక్షణ తరగతులు ఈ నెల 30న ముగుస్తాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాజీపేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగబాబు, శాయంపేట ఎస్ఐ దేవేందర్, మనీషారెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐలు రామారావు, యుగేందర్, ఉమాకాంత్, రవి, పరశురాంతో పాటు హనుమకొండ, కాజీపేట ట్రాఫిక్, హనుమకొండ డివిజనల్ పోలీసులు పాల్గొన్నారు.

# రూ.2 లక్షల రుణమాఫీ చరిత్రాత్మక నిర్ణయం



**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న రూ.2 లక్షల రుణమాఫీ చారిత్రాత్మక నిర్ణయం అని యూత్ కాంగ్రెస్, కేయూ జేఏసి విద్యార్థి నాయకులు అన్నారు.రుణమాఫీకి ఆమోదం సందర్భంగా కేయూ గేట్ ఎదుట సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అలువాల కార్తీక్ మాట్లాడుతూ రైతుల కోసం నేడు సిఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ఏకకాలంలో రుణమాఫీతో మరో మారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని నిరూపించుకుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు రుణాల తాలూకా వడ్డీలు కట్టలేక ఆర్థికంగా నలిగిపోయారని తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి హయాంలో ఏకకాలంలో రూ. 2 లక్షల చొప్పున రుణమాఫీకి విధివిధానాలు రూపొందించి, వచ్చే ఆగస్టు 15లోపు పూర్తి చేస్తుందన్నారు. ఐదేళ్లుగా రైతులకు ఊరటనిచ్చే విధంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై రైతుల్లో సర్వత్రా హర్షం వ్యక్తమవుతుందన్నారు. అన్నదాత కళ్లల్లో ఆనందాన్ని చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రానున్న కాలంలోనూ రైతులకు అన్ని విధాల కాంగ్రెస్ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ గజ్జల మల్లేశం, కేయూ జేఏసి నాయకులు మంద వీరస్వామి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురాసి క్రిష్ణ, డాక్టర్ తీగల ప్రేమ్ కుమార్,మట్టెడ కుమారస్వామి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భీమ వినయ్ కుమార్, కూతాటి సేవాగ్,అరుణ్ రెడ్డి, కేయూ నాయకులు కందుల శ్రీకాంత్, సురేందర్, వంశీ,శ్యాం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నంపై తప్పుడు ఆరోపణలు తగదు



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** మంత్రి పొన్నం ప్రభాకర్‌పై బిజెపి మండల అధ్యక్షుడు చేసిన అసత్య ఆరోపణలను కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ ఖండించారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కొత్తకొండ దేవాస్థానం హుండీ సొమ్ము దేవాదాయ ధర్మాదాయ శాఖకు ఖాతాలోకి వెళ్తాయని మంత్రికి కాదని ఈ పరిజ్ఞానం కూడా బిజెపి నాయకులకు లేదన్నారు. మంత్రిపై తప్పుడు అబండాలు మోపడం తగదని, స్థాయికి తగ్గ మాటలు మాట్లాడాలన్నారు. గతంలో ఆలయ భూములు అన్యాక్రాంతమైనప్పుడు ఏం చేసారని ప్రశ్నించారు. కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయానికి ఎన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసారో చెప్పాలని సవాలు విసిరారు. సోషల్ మీడియాలో మంత్రిపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని, తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నాల మురళి, చిట్కూరీ రామచంద్రం, పూర్ణచందర్, బొల్లంపెల్లి షద్రక్, అంబాల రాజ్ కుమార్, దేవరాజ్ శంకర్, నలివెల దిలీప్, హరికృష్ణ యాదవ్, అమర్, రేన రాజేందర్, మహేష్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య



**ప్రజాపక్షం/చిట్యాల :** కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందనీ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య అన్నారు. చిట్యాల మండల కేంద్రంలోని మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య మాట్లాడుతూ 2లక్షల రుణమాఫీ చేస్తానని మేనిఫెస్టోలో పెట్టిన నేపథ్యంలో ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి మూడు రోజుల క్రితం మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి ఏకగ్రీవంగా రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని తీర్మానం చేశారు. ప్రభుత్వం అంటేనే రైతు పక్షపాతి ప్రభుత్వం అన్నారు. ఇచ్చిన హామీని సీఎం రేవంత్ రెడ్డి 2 లక్షల రుణమాఫీ చేయించడం ఇది చరిత్రలో సుస్థిరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తూ వారికి ఇబ్బందులు తలెత్తితే ఆదుకునే ప్రభుత్వమని ఈ సందర్భంగా తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. అయినప్పటికీ కెసిఆర్ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై టిఆర్ఎస్ నేతలు తరచు విమర్శలు చేస్తూ ప్రజలకు దూరమవుతున్నారని ఇక ఆ పార్టీ దుకాణం బంద్ అవుతుందని ఎద్దేవ చేశారు కాంగ్రెస్ పార్టీ అసలైన నిరుపేదల కోసం పనిచేస్తుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేసే కాంగ్రెస్ పార్టీ ప్రజలపక్షన్నారు.

# స్నేహ ఫౌండేషన్ ఉదారత గొప్పది



**ప్రజాపక్షం/కమలాపూర్ :** విద్యార్థుల కోసం స్నేహ ఫౌండేషన్ వారు స్టేషనరీ పంపిణీ చేసి ఉదారత చాటుకున్నారని ఎంపిడివో బాబు మండలంలోని కానిపర్తి గ్రామ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు రూ. 50 వేల విలువ గల స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్, పెన్సిల్స్, పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైనా ఎంపిడివో మాట్లాడుతూ... విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపోందించడానికి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం అన్నారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, అధ్యక్షులు కొత్తూరి ఇంద్రసేనా, వర్కింగ్ అధ్యక్షుడు జనగాని సుమన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నరెడ్ల సీతారాం రెడ్డి, గౌరవ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు జనగాని సాంబయ్య, ఉపాధ్యక్షురాలు మాదిరెడ్డి సంధ్య రెడ్డి, తొగరి హన్మయ్య, కోడిగుటి బాలరాజు, దాతలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేడు జరిగే పంచాయతీ ఉద్యోగుల ధర్నాకు తరలిరండి



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** గ్రామ పంచాయితి ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో భాగంగా నేడు జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించతలపెట్టిన ధర్నాకు మండలం నుంచి అన్ని గ్రామాల పంచాయితి ఉద్యోగులు తరలిరావాలని జేఏసీ నేత కొమురెల్లి శ్రీనివాస్ కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, మల్టీ పర్పస్ విధానం నుంచి పంచాయితి సిబ్బందిని విముక్తి చేయాలని, ఎవరి కేటగిరీల వారీగా వారే విధులు నిర్వర్తించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కారోబార్లు, సిబ్బంది కాళ్ల ప్రభాకర్, నాగయ్య, శ్రీనివాస్, రాజిరెడ్డి, దయాకర్, కిష్టయ్య, లలిత, శ్యామల, శ్రీనివాస్, అన్వర్, బాబుగౌడ్, సురేష్, శేఖర్, అశోక్, లచ్చమ్మ,సుధాకర్, నర్సయ్య, సామేలు, సాయిబాబా, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు ఆర్జించవచ్చని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి కేఆర్ లత తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ జిల్లాలో ఆయిల్ ఫామ్ 2021 సంవత్సరం నుండి 2024 వరకు 5800ల ఎకరాలు సాగులోకి రావడం జరిగిందన్నారు. ఆయిల్ ఫెండ్ కంపెనీ వారు ఈ పంటను కొనుగోలు చేస్తారన్నారు. ఖచ్చితమైన మార్కెటింగ్ కలిగిన ఆయిల్‌ఫామ్ పంట సాగుకు రైతులు ముందుకు రావాలని కోరారు. ఒకసారి ఆయిల్ ఫామ్ మొక్కలు నాటితే 25 సంవత్సరాలు పంట దిగుబడి చేసుకోవచ్చన్నారు. కోతుల సమస్య ఉండదని, దొంగలు తీసుకోని పంట, రైతులకు ఆదాయం ఒక ఎకరానికి రూ.1లక్ష అందించే ఆయిల్ ఫామ్ పంట ప్లాంటేషన్‌కు రైతులు ముందుకు రావాలని కోరారు.

# గ్రామ ప్రజల ఆరోగ్యమే నా లక్ష్యం



**ప్రజాపక్షం/లింగాఘణపురం:** గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉండడమే తన లక్ష్యమని ఎంపీటీసీ కేమిడి బిక్షపతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయితి కార్యాలయంలో (ఎండీ చైర్మన్ ) మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీటీసీ బిక్షపతి పాల్గొని ఆయన ఉచిత మెడికల్ క్యాంపును ప్రారంభించారు. 260 మందికి వివిధ అన్ని రకాల పరీక్షలను డాక్టర్లు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో మల్లిఖార్జున్, గ్రామ పంచాయితి కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, డాక్టర్లు నిహారిక, శ్రవణ్యా, నర్సులు సరిత, భాగ్య, భరత్, క్యాంపు ఇంచార్జి ఓబుల్ రెడ్డి, మాజీ సర్పంచ్ గట్టగల్ల యాదగిరి, బెజ్జం ఆంజనేయులు, కిషన్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత గుట్కాలు విక్రయిస్తే చర్యలు తప్పవు



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** వెంకటాపూర్ మండలంలోని నల్లగుంట గ్రామంలో నిషేధిత గుట్కాల అమ్మకాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. జిల్లా ఎస్పి శబరీష్ ఆదేశాల మేరకు సోమవారం రాత్రి వెంకటాపూర్ ఎస్ఐ జక్కుల సతీష్ ఆధ్వర్యంలో పోలీసులు మండలంలోని పలు గ్రామాల్లోని వివిధ షాపుల్లో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో నల్లగుంట గ్రామంలోని రఘు కిరాణంలో సుమారు రూ.2వేల విలువ చేసే నిషేధిత గుట్కాలు లభ్యం అయ్యాయి. దీనితో ఎస్ఐ సతీష్ సదరు గుట్కాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు షాప్ యజమాని రఘుపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ జక్కుల సతీష్ మాట్లాడుతూ గ్రామాల్లో గుట్కాలు అమ్మడం, కొనడం చట్టరీత్యా నేరమని అన్నారు. చట్ట వ్యతిరేకంగా గుట్కాలు అమ్మిన, కొన్న వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోకతప్పదని హెచ్చరించారు. గ్రామాల్లో ఎవరైనా గుట్కాలు అమ్ముతున్నారని తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ సతీష్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యమకారుడు మృతి

### ఎమ్మెల్యే పరామర్శ

**ప్రజాపక్షం/నర్సాపూర్ :** నర్సాపూర్ మండలం జక్కపల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ దుత్తల శ్రీనివాస్ సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొని జక్కపల్లికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదర్చి వారికి మనో ధైర్యాన్ని కల్పించిన ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాంచెందర్ రావు, గౌరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అమీనుద్దీన్, జితేందర్ రెడ్డి,వడ్ల భాస్కర్, గడ్డి జగన్, శంకర్ యాదవ్, నర్సాపూర్ పుర ప్రముఖులు వైస్ ఛైర్మెన్ నయీం ఉద్దీన్, సత్యం గౌడ్, నర్సాపూర్ మండల పార్టీ అధ్యక్షులు భోగ శేకర్, తొంట వెంకటేష్, సూరారం నర్సింలు, మొహమ్మద్, జ్ఞానేశ్వర్ గుప్త, రింగుల ప్రసాద్, నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహిళా శక్తి పథకాన్ని సమర్ధవంతంగా అమలుచేయాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారధ



**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** మహిళా శక్తి పథకాన్ని జిల్లాలో సమర్ధవంతంగా అమలుచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సెర్ప్, స్త్రీనిధి, సిబ్బందికి మహాళాశక్తి కార్యక్రమం అమలుపై జరిగిన అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సభ్యులకు మరింత చేయూత ఇచ్చేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తుందన్నారు. ఈపథకం కింద గ్రామ సమాఖ్యలోని సంఘాలకు కోటి రూపాయల వరకు వడ్డీ లేని రుణాలను అందజేయడం జరుగుతుందన్నారు. ఎస్‌హెచ్‌జి మహిళలకు రూ. 5లక్షల వరకు భీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. మహిళలకు ఆర్ధికంగా శక్తివంతులను చేసి వారిని కోటీశ్వరులను చేయడమే మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. స్వయం సహాయ సంఘాల ద్వారా పలు రకాల సూక్ష్మ పరిశ్రమలు, వ్యాపారాలను ప్రోత్సహించి సంఘాలలో సభ్యులగుగా ఉన్న మహిళలు ఆర్ధిక స్వావలంభనకు సహకరించడం, మహిళల సామాజిక భద్రత కోణంలో సంఘాలను బలోపేతం చేయడం మహిళా శక్తి పథకం ప్రధాన ఉద్దేశాలని అన్నారు. మహిళా శక్తి పథకంలో జిల్లాలో 202425 సంవత్సరానికి 9.13వేల మంది మహిళా సంఘాల సభ్యులకు రూ. 93.80 కోట్ల విలువ గల కార్యాచర ప్రణాళిక చేపట్టడం జరుగుతుందని, మైక్రో ఎంటర్‌ప్రైజేస్, పర్మనెంట్ స్టిచింగ్ సెంటర్లు, పాడి గేదెల పెంపకం, మొబైల్ ఫిష్ అవుట్ లెట్, పాల డైరీల ప్రోత్సాహం, మీసేవ కేంద్రాలు, మహిళా శక్తి క్యాంటీన్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, వ్యవసాయ అనుబంధ పరికరాలు, ఈవెంట్ మేనేజ్‌మెంట్‌లు తదితర 14 రకాల జీవనోపాదులు, ఇందులో భాగమని తెలిపారు. మహిళల ఆర్ధిక శక్తిని బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి మహిళా శక్తి పథకాన్ని జిల్లాలో దిగ్విజయంగా అమలుచేసి ప్రభుత్వ లక్ష్యాలను నేరవేర్చాలని సూచించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కౌసల్యదేవి, అదనపు డిఆర్‌డిఓ రేణు, జిల్లా పరిశ్రమల అధికారి నర్సింహమూర్తి, ఎన్పీడీసీఎల్ రాజ్‌కుమార్, డైరీ, పశు సంవర్ధక శాఖ, డీపీఎం, ఎస్‌బీఐ, ఫుడ్ సెఫ్టీ, రెడ్కో కృషి విజ్ఞాన కేంద్ర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుప్త నిధుల పేరుతో తవ్వకాలు చేపట్టిన ముఠా అరెస్ట్



**ప్రజాపక్షం/పాలకుర్తి:** గుప్త నిధుల పేరుతో తవ్వకాలు చేపట్టిన ముఠాను అరెస్టు చేసినట్లు జనగామ డీసీసీ రాజమహేంద్ర నాయక్ తెలిపారు. మంగళవారం పాలకుర్తిలోని సీఐ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లా వేములవాడకు చెందిన రజనీకాంత్, సురేష్‌లు గ్రామాలలో జాతకాలు చెబుతామని తిరుగుతూ కొడకండ్ల మండల కేంద్రంలో ఓ మహిళను తన ఇంట్లో నలుగురు చనిపోయారని మీ ఇంట్లో గుప్త నిధులు ఉండడంతో దీనిద్వారానే ఇంట్లో నలుగురు చనిపోయారని డబ్బులు ఇస్తే గుప్త నిధులను తవ్వి మీ ఇంట్లో ఎలాంటి శని లేకుండా చేస్తామని నమ్మబలికారని చెప్పారు. దీంతో బాధితురాలు గత మూడు నెలల క్రితం రూ.7లక్షలు వారికి అందించడం జరిగింది. మిగతా డబ్బులు రూ.7లక్షలు ఇవ్వమని వారు అడుగడంతో అనుమానం వచ్చిన మహిళ పోలీసులను ఆశ్రయించింది. దీంతో సీపీ అంబర్ కిషోర్ ఆదేశాల మేరకు వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించి వీరిని పట్టుకుని విచారించడంతో వారి నిజస్వరూపం బయటపడింది. వారు మోసం చేశామని నిజం ఒప్పుకోవడంతో వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ ముఠాలో ఇద్దరు పరారీలో ఉన్నట్లు వారిని పట్టుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో సీఐ మహేందర్‌రెడ్డి, కొడకండ్ల ఎస్ఐ శ్రవణ్‌కుమార్, లింగారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## నకిలీ పెన్షన్ డబ్బులు రికవరీ చేయడంలో మున్సిపల్ అధికారులు విఫలం

**ప్రజాపక్షం/ నర్సంపేట :** నకిలి పెన్షన్ డబ్బులు రికవరీ చేయడంలో నర్సంపేట మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం చేశారని ఎంసీపీఐ(యూ) డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి అన్నారు. నర్సంపేటలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సంపేటలోని వివేకానంద కాలనీకి చెందిన మహిళ గతకొంతకాలంగా నకిలీ ఫెన్షన్ తీసుకుంటున్న సంగతి నిర్ధారణ అయినప్పటికి 2023 మేనెలలో నిర్ధారణ అయినప్పటికి ఇప్పటి వరకు మున్సిపల్ అధికారులు వారి వద్ద నుండి రికవరీ చేయడంలో వైఫల్యం చెందారన్నారు. వారికి నోటిస్‌లు ఇచ్చి కాలయాపన చేస్తున్నారే తప్పా రీకవరి చేయడంలేదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరిచి అక్రమంగా తీసుకున్న పెన్షన్ మొత్తాన్ని రికవరీ చేయాలన్నారు. లేని పక్షంలో చట్టపరమైన తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ హక్కు పత్రాలతో రైతుబంధు



**ప్రజాపక్షం/ఏటూరు నాగారం :** మండలంలోని కొండాయి గ్రామపంచాయతీ పరిధిలోని దొడ్ల కొత్తూరు గ్రామానికి చెందిన దళితుల పోడు వ్యవసాయ భూములపై కొంతమంది కొండాయి గ్రామానికి చెందిన ఆదివాసీలు దొంగ హక్కుపత్రాలతో అక్రమంగా రైతుబంధు పొందుతున్నారని ఎన్నోసార్లు ఐటిడిఏ అధికారులకు విన్నపించినప్పటికీ చర్యలు తీసుకోవడం లేదని అధికారుల తీరుపై ఏజెన్సీ దళిత సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు పరికి శ్రీనివాస్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, కొండ గ్రామానికి చెందిన దళితుల భూములను అక్రమంగా ఆక్రమించుకునే ప్రయత్నంలో భాగంగా దొంగ హక్కుపత్రాలు సృష్టించి, అధికారులను ప్రభుత్వాన్ని మోసం చేస్తూ రైతు బంధు పొందుతూన్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ ను ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం అందజేసి కోరడం జరిగిందన్నారు. 1949 పూర్వం నుండి తాత, మునితాతలు, దళిత కుటుంబాలు అటవీ గ్రామాలలో గిరిజనులతో మమేకమవుతూ జీవనం సాగిస్తున్నామన్నారు. 1986లో గోదావరి వరదలు వచ్చి కొండాయి జంపన్న వాగు పొంగి గ్రామంలోనీ తమ దళితుల వ్యవసాయ భూముల్లో పూర్తిగా ఇసుక మెట్టలు వేసి జంపన్న వాగులో కలిసిపోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. 1996 సంవత్సరంలో దొడ్ల కొత్తూరు గ్రామానికి కట్టు బట్టలతో వచ్చి పోడు చేసుకుని సాగు చేస్తూ జీవన్ గడుపుతున్నామన్నారు. కొంతమంది ఆదివాసీలు దళితులు సాగు చేసుకుంటున్న భూములపై కన్నేసి అక్రమంగా ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తూ ఉన్న భూములపై అడవి హక్కుల చట్టం 2006 ప్రకారం హక్కుపత్రాలు పొందినట్లు నకిలీ హక్కు పత్రాలు సృష్టించి, ఐటీడీఏ అధికారులకు ముడుపులు ముట్టజెప్పి, అక్రమంగా రైతుబంధు పొందుతూ, తమపై దౌర్జన్యానికి దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2006 నుండి 2022 వరకు ఎన్నోసార్లు పోటు భూములను సర్వే చేసిన అధికారులు ఇట్టి పోడు భూములు దళితులు పోడు చేసుకుని సాగు చేస్తున్నారని నిర్ధారించడం జరిగిందన్నారు. దొంగ పత్రాలు సృష్టించడానికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకొని, ఏజెన్సీ ప్రాంతంలో మూడు తరాలుగా తాత మునితాతల నుండి జీవనం గడుపుతు, పోడు భూములపై ఆధారపడి సాగు చేస్తున్న దళితులను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు గుర్తించి, 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం తమ పోడు భూములకు హక్కుపత్రాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ దళిత సేవా సంఘం నాయకులు, కొండాయి అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఇతరులు పాల్గొన్నారు.

## గుట్కా ప్యాకెట్లు పట్టివేత



**ప్రజాపక్షం/గోవిందరావు-పేట :** గోవిందరావుపేట మండలంలో నిషేధిత గుట్కాల అమ్మకాలపై పస్రా ఎస్ఐ కమలాకర్ తమ సిబ్బందితో కలిసి అమ్మకాలు చేస్తున్న షాప్ యజమానులపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు సోమవారం రాత్రి పస్రా ఎస్ఐ కమలాకర్ ఆధ్వర్యంలో పోలీసులు మండలంలోని పస్రా గ్రామంలో వివిధ షాపుల్లో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టగా శ్రీయ కిరాణంలో సుమారు రూ.2525 విలువ చేసే నిషేధిత అంబర్ ప్యాకెట్స్ లభ్యం అయ్యాయి. దీనితో ఎస్ఐ సదరు ప్యాకెట్స్‌ను స్వాధీనం చేసుకోవడంతో పాటు షాప్ యజమాని శ్రీనాధ్‌పై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో గుట్కాలు, ప్రభుత్వ నిషేధిత పొగాకు ఉత్పత్తులు అమ్మడం చట్టరీత్య నేరమని, చట్ట వ్యతిరేకంగా అమ్మిన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోకతప్పదని హెచ్చరించారు. గ్రామాల్లో ఎవరైనా గుట్కాలు విక్రయిస్తున్నారని తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్ఐతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మార్కెట్‌కు, ప్రభుత్వానికి ఆదాయం అభివృద్ధే మార్గాలు



**ప్రజాపక్షం/నెక్కొండ :** వరంగల్ జిల్లా నెక్కొండ వ్యవసాయ మార్కెట్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలు సమకూరిస్తే మార్కెట్ అభివృద్ధికి ప్రభుత్వానికి ఆదాయం సమకూరుస్తుందని మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి మార్కెట్ కార్యదర్శి కృష్ణ మీనన్‌లు మంగళవారం మార్కెట్‌ను సందర్శించిన డిఈ ఎల్లేష్‌కు వివరించారు. మార్కెట్ యార్డులో రైతుల పంటలు ఆర పోసుకోవడానికి ప్లాట్‌ఫారాలు అదనంగా నిర్మించాలని, ప్రధాన రహదారి వెంట మార్కెట్ ఉన్నందున ముందు వరుసలో షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మించాలని, ప్రస్తుతం ఉన్న వాటి అన్నింటికి మరమ్మత్తులు చేయించాలని, అలాగే రైతుల కోసం విశ్రాంతి భవనాన్ని నిర్మించాలని, గోదాములకు మరమ్మత్తులు, ప్రధాన కార్యాలయ ఆధునీకరణ జరిపించాలని డిఈ ఎల్లేష్ దృష్టికి తెచ్చారు.

## రైతుల అభ్యున్నతి కోసమే రైతు నేస్తం కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** రైతుల అభ్యున్నతి కోసం రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర అన్నారు. మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా విత్తనాల ఎంపికైన రైతులకు అవగాహన కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయశాఖ చైర్మన్ డైరెక్టర్ హైదరాబాద్ జి చెన్నారెడ్డిలతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ములుగు జిల్లా కేంద్రంలోని రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా వ్యవసాయశాఖ అధికారి విజయ్‌చంద్రతో కలిసి పాల్గొన్నరు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన రైతుల నుండి రైతు భరోసా, రుణమాఫీపై అవగాహన కల్పించాలని రైతుల అభిప్రాయాలు, సలహాలు, సూచనలు స్వీకరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్థానిక రైతుల నుండి రైతు భరోసా, రుణమాఫీపై వారి సలహాలను, సూచనలు రాత పూర్వకంగా స్వీకరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఏడి శ్రీపాల్, వ్యవసాయశాఖ అధికారి సంతోష్, వెంకటాపురం వ్యవసాయాధికారి కళ్యాణి, గోవిందరావుపేట వ్యవసాయాధికారి జితేందర్‌రెడ్డి, ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట మండల ఏఈఓలు, రైతులు, పాల్గొన్నారు.



# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** మాదక ద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణకు వ్యతి రేకంగా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా మంగళవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించరు. మండల పరిధిలోని అలిరాజ్‌పేట సెంట్ విన్సెంటు ఉన్నత పాఠశాల విద్యార్థులకు మత్తు పదార్థాల వలన కలిగే అనార్థలపై ఎస్ఐ చంద్రమోహన్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలలో ప్రథమ, ద్వీతీయ స్థానంలో వచ్చిన విద్యార్థులకు సర్టిపికెట్లను అందజేశారు.

# బీడి కార్మికులకు కనీస వేతన జీవోను విడుదల చేయాలి

## బీడి యూనియన్ సిద్దిపేట జిల్లా ఇంచార్జీ లచ్చయ్య డిమాండ్



**ప్రజాపక్షం/దుబ్బాక:** బీడి కార్మికులకు కనీస వేతన జీవోను విడుదల చేయాలని ప్రగతి శీల బీడి వర్కర్స్ యూనియన్ సిద్దిపేట జిల్లా బాధ్యుడు తడక లచ్చయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత కార్మిక సంఘాల సమాఖ్య( ఐ, ఎఫ్, టి, యు) రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా మంగళవారం దుబ్బాక తహసీల్దార్ కు డిమాండ్‌తో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి రెండు సంవత్సరాలకు ఒక సారి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా బీడి పరిశ్రమలో పని చేస్తున్న అన్ని రకాల కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. వెంటనే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీడి వర్కర్స్ సంధ్యారాణి, విజయ, అరుణ, సుజాత, చెప్యాల యాదగిరి, బ్రహ్మం తదితరులు ఉన్నారు.

# మహిళ శక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి** : మహిళ స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళ శక్తి కార్యక్రమాన్ని విజయవంతంంగా అమలు చేసేందుకు సంబంధిత శాఖ అధికారులతో సమన్వయంతో కృషిచేయాలని జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయి కమిటి సమావేశం నిర్వహించి జిల్లాలో మహిళ శక్తి కార్యక్రమం చర్చించి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మహిళ శక్తి ఫాలసీ ద్వారా 2024–25 సంవత్సరంలో 15185 యూనిట్లలో 18788 మంది ఎస్‌హెచ్‌జి సభ్యులకు బ్యాంకు లింకేజీ ద్వార 12 లక్షల రూపాయల లబ్ది చేకూర్చేలా నిర్ణయించటం జరిగిందన్నారు. ఎస్‌హెచ్‌జి మహిళలకు పాడిగేదేలు, ఆవులు, పెరటికోళ్లు, పౌల్ట్రీ మదన్ యూనిట్ , మొబైల్ షిప్ రిటైల్‌అవుట్‌లెట్ ,మిల్క్ పార్లర్, మీసేవ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు . ప్లాస్టిక్ వేస్టు మేనేజిమెంట్, సోలార్ యూనిట్లు అందించటం నిర్ణయించినట్లు తెలిపారు. యూనిట్లు ఎంపిక జరిగేటప్పుడు సంబంధిత శాఖల అధికారులతో చర్చించి ఎంపిక చేయాలన్నారు. ఈసమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగర్వాల్, శ్రీనివాస్‌రెడ్డి,డిఆర్‌డిఎ జైదేవ్, జిల్లా అశోక్. జగత్ కుమార్, ఎల్‌డిఎం హరిబాబు , ఈడిఎం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

**కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలసిన హరిబాబు**

సిద్దిపేట జిల్లా నూతన డిస్ట్రిక్ట్ మేనేజర్‌గా బాధ్యతలు సీవకరించిన బి.హరిబాబు సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్‌ను మనుచౌదరికి మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్కను అందించారు. ఇదివరకు దుద్దేడ యూనియన్ బ్యాంక్ మేనేజర్‌గా పనిచేసిన హరిబాబు ఎల్డిఎం పదోన్నతి పొందారు. ఇక్కడ పనిచేసిన లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యజిత్ వేరే ప్రాంతానికి బదిలీపై వెళ్లారు. వీరి వెంట ఎస్‌బిఐ రీజినల్ మేనేజర్ వికాస్ ఉన్నారు.

# ఠాణా సమీపంలోని కిరాణంలో భారీ చోరీ

## 12 తులాల బంగారం, రూ.2 లక్షల నగదు అపహరణ

**ప్రజపక్షం/పాపన్నపేట** : పోలీస్ స్టేషన్ సమీపంలోని వీరభద్ర కిరాణంలో చోరీ జరిగిన సంఘటన మండల కేంద్రమైన పాపన్నపేటలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పాపన్నపేటకు చెందిన కుకుట్ల దుర్గాప్రసాద్ అనే వ్యాపారి కిరాణా దుకాణం నిర్వహిస్తున్నాడు. రోజు మాదిరిగానే రాత్రి కిరాణా దుకాణాన్ని మూసివేసి ఇంటికి వెళ్లిపోయాడు. యధావిధిగా మంగళవారం దుకాణం తెరిచి చూడగా, దొంగతనం అయినట్లు గుర్తించారు. గుర్తు తెలియని దుండగులు అర్థరాత్రి సమయంలో దుకాణం వెనకాల గోడకు కన్నం వేసి దుకాణంలోకి చొరబడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని క్లూస్ టీం, జాగిలాన్ని రంగంలోకి దించి పరిశీలించారు. సీసీ కెమెరాలకు సంబంధించిన వైర్లను కోసేసి పరికరాలను సైతం దుండగులు ఎత్తుకెళ్లినట్లు వారు తెలిపారు. దుకాణంలోని లాకర్ లో ఉన్న 12 తులాల బంగారం తో పాటు రూ.2 లక్షల నగదును అపహరించారు. సంఘటన స్థలంలో గడ్డపార, ఇయర్ ఫోన్స్ ఉన్నట్లు వారు గుర్తించారు. జాగిలం మండల కేంద్రం నుంచి మల్లంపేట వైపుగా వెళ్లి అక్కడ ఆగిపోయింది. వ్యాపారి దుర్గాప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

# ఆస్పిరేషనల్ బ్లాక్ మూడు నెలల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** ఆస్పిరేషనల్ బ్లాక్ కన్నాయిగూడెం మూడు నెలల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ అన్నారు. మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ ఆస్పిరేషనల్ బ్లాక్ కన్నాయిగూడెం మండల వైద్యాధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆస్పిరేషనల్ బ్లాక్ కన్నాయిగూడెం మండలానికి సంబంధించి మూడు నెలల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రతి వారం రివ్యూ సమావేశాలను ఏర్పాటు చేసుకోవాలని ఎల్‌ఎంసి రిజిస్టర్ ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని గ్రామ పంచాయతీ కార్యదర్శులు శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, గ్రామాలలో మిషన్ భగీరథ సర్వే రేపటి వరకు పూర్తి చేయాలని, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, సిడిపిఓల ఆధ్వర్యంలో గ్రామాలలో పోషకహారం, మాత శిశు సంరక్షణపై విస్రృత అవగాహన కల్పిస్తూ వారికి పౌష్టికాహారం అందించాలని, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వారు సూచించిన గ్రామ పంచాయతీ ప్రొఫైల్ ఫార్మాట్ ఖచ్చితమైన సమాచారంతో పూర్తి స్థాయిలో తయారు చేసి నివేదికను సమర్పించాలని పేర్కొన్నారు. కన్నాయిగూడెం మండలంలోని గంగుగూడెం, గుట్టల గంగారం, గ్రామాలలోని గిరిజన సంక్షేమశాఖ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పనులను పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్, ప్రోగ్రాం ఆఫీసర్, కన్నాయిగూడెం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అభినవ్, డాక్టర్ ఉషారాణి, హెల్త్ సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# వానాకాలం పంటల సాగుపై అవగాహన



**ప్రజాపక్షం/కొల్చారం :** మండలం రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా నేరుగా రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలచే అవగాహన కల్పించడంలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ రైతు నేస్తం కార్యక్రమం పేరుపైన ప్రతి మంగళవారం రైతు వేదికల్లో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తుంది. అందులో భాగంగా మంగళవారం వానాకాలంలో వివిధ పంటల సాగు విధానం చీడపీడల నివారణ ఎరువుల యాజమాన్యం వంటి అంశాలపై ప్రొఫసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ వారిచే వివిధ యూట్యూబ్ వీడియోలను ప్రదర్శించడంతోపాటుగా రైతులతో నేరుగా చర్చించి వారి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ముఖ్యంగా ఈ వానాకాలం సాగుకు సంబంధించి తొలి దశలో ఖర్చులకు సంబంధించి విత్తన మరియు ఎరువులు పురుగుమందుల యజమాన్యం నిమిత్తం రైతుకు ఆర్థికంగా సహాయం అందించే విధంగా రైతు భరోసా కార్యక్రమం ద్వారా ఆర్థిక చేయూత అందించే ఉద్దేశంతో రాష్ట్రస్థాయిలో విధివిధానాలను రూపొందిస్తున్నారు. అందులో భాగంగా ప్రథమంగా నేరుగా క్షేత్రస్థాయిలోని రైతుల అభిప్రాయాలను సేకరించి ఏ విధంగా రైతు భరోసా కార్యక్రమం కింద ఆర్థిక చేయూతనిస్తే ఎక్కువ మంది రైతులకు లాభాలు చేకూరుతాయో ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇస్తే ఎక్కువ రైతులకు లబ్ధి చేకూతుందో వంటి అంశాలను క్షేత్రస్థాయిలోని రైతులతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడడం జరిగింది. అదేవిధంగా ప్రతి రైతు వేదిక లో ఈ సమావేశానికి హాజరైనటువంటి రైతుల యొక్క అభిప్రాయాలను రాతపూర్వకంగా సేకరించి రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులకు అందజేయాలని క్షేత్రస్థాయిలో పని చేస్తున్నటువంటి జిల్లా వ్యవసాయ అధికారి సహాయ వ్యవసాయ సంచాలకులు మండల వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు ఆదేశించడం జరిగింది. మంగళవారం రైతు వేదిక నందు నిర్వహించినటువంటి రైతు నేస్తం అవగాహన కార్యక్రమానికి మెదక్ జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు, సహాయ వ్యవసాయ సంచాలకులు పుణ్యావతి, మెదక్ వ్యవసాయ సంచాలకులు విజయ నిర్మల, కౌడిపల్లి డివిజన్, మెదక్ డివిజన్ వ్యవసాయ అధికారులు , వ్యవసాయ విస్తరన అధికారులు, రైతులు పాల్గొనడం జరిగింది. అనంతరం రైతులకు ఈ వాడకంలో ప్రభుత్వం ద్వారా అందించే వివిధ పథకాల గూర్చి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.

# ఘోర రోడ్డు ప్రమాదం



**ప్రజాపక్షం/ పటాన్‌చెరు:** పటాన్ చెరు ఓఆర్ ఆర్ రింగ్ రోడ్‌పై ప్రమాదం చోటు చేసుకుంది. ముత్తంగి జంక్షన్ వద్ద ఆగి ఉన్న సిమెంట్ ట్యాంకర్‌ను డీ కొన్న ఐచేరు డిసియం వాహనం ఐచేరు వాహనం క్యాబిన్లో ఉన్న ఇద్దరు కూలీలు మృతి చెందారు. డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. మెద్చల్ లో కోళ్ల లోడ్ కాలి చేసి పటాన్ చువు వైపు వస్తున్న క్రమంలో ప్రమాదం సంబంవించింది. గాయపడిన డైవర్ సాయి రామ్ చనిపోయిన ఇద్దరు కూలీలు బీహార్ వాసులు గా గుర్తించారు. మృత దేహాలను గాయపడిన డ్రైవర్‌ను పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదానికి కారణం డ్రైవర్ నిద్ర మత్తు కారణమని పోలీసులు భావిస్తున్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/గజ్వేల్** : మక్త మాసన్ పల్లి గ్రామానికి చెందిన తండ్రి కూతురు షేక్ సిరాజ్ , రేష్మ బావిలో పడి మృతి చెందగా, మంగళవారం గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. జరిగిన సంఘటన పట్ల ఆవేదన వ్యక్తం చేస్తూ మృతుని భార్య జరినాకు ఆర్థిక సహాయం అందజేశారు. మాజీ సర్పంచ్ రజిత వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శ్రీకాంత్, మైనారిటీ మండల అధ్యక్షుడు మోహిన్, మజ్జు, మునిర్, యాదగిరి పాల్గొన్నారు.

# చేపల చెరువు కోసం ఇరువార్గాల గొడవ



**ప్రజాపక్షం/కౌడిపల్లి :** చేపల చెరువు కోసం ఇరువర్గాలు గొడవపడ్డారు. మంగళవారం కౌడిపల్లి మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద వెలమ కన్నా సదాశివ పల్లి గ్రామాలకు చెందిన ప్రజలు చెరువు కోసం గొడవపడ్డారు. మా చెరువు అంటే మా చెరువు అంటూ ఇరువురి మధ్య గొడవ పెరిగింది. ఎడి నరసింగరావు ఇష్టానుసారంగా చెరువును సదాశివ పల్లి గ్రామస్తులకు చేసి ఇవ్వటం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు చెరువులో కొంత భాగం వస్తుందని వెలమ కన్నా గ్రామస్తులు కోరగా ఏడి నరసింహారావు మాట్లాడుతూ ప్రభుత్వ రికార్డు ప్రకారం సదాశివ పల్లికే చెందుతుందని, వెలమ కన్నా గ్రామానికి వర్తించదని తెలిపారు. ఇరు వర్గాలు గొడవ పడడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇద్దరికి నచ్చ జెప్పి పంపించారు. నర్సాపూర్ సిఐ జాన్, కౌడిపల్లి ఎస్సై రంజిత్ రెడ్డి, ఆర్ఐ శ్రీహరి రెండు గ్రామాల ప్రజలు ఉన్నారు.

# బగలాముఖి శక్తిపీఠంలో విశేష పూజలు

**ప్రజాపక్షం/శివ్వంపేట** : మండల కేంద్రమైన శివ్వంపేటలోని బగలాముఖి శక్తిపీఠంలో మంగళవారం అమ్మవారి ఉపాసకులు, బ్రహ్మశ్రీ శాస్త్రుల వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో శక్తిపీఠం ప్రధాన అర్చకులు సంతోష్‌కుమార్ చేతులమీదుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి రుద్రయామల బగలా అష్టోత్తర నామార్చనలతో హరిద్రార్చన, అమ్మవారికి అభిషేకం, మంత్ర పుష్పం వంటి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొడకంచి సుదర్శన్‌గౌడ్, పెద్దగౌని సూర్యంకుమార్‌గౌడ్, బాసంపల్లి రామాగౌడ్, పత్రాల త్రినేశ్‌గౌడ్, వీరస్వామిగౌడ్, నవీన్, కొంతాన్‌పల్లి సత్యనారాయణగౌడ్, రాజిపేట కిషన్ తదితరులు ఉన్నారు.

# జీతాలు చెల్లించండి

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** పెండింగులో ఉన్న జీతాలు చెల్లించాలని గ్రామ పంచాయతీ కార్మికులు ఎంపిడిఒకు వినతి పత్రం అందజేశారు. మంగళవారం సిఐటియు జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్యఆధ్వర్యంలో జగదేవ్‌పూర్ మండలంలోని ఆయా గ్రామపంచాయతీల్లో పనిచేస్తు న్న కార్మికులు ఎంపిడిఒ యాదగిరి వినతిపత్రం అందజేశారు. గత ఆరు నేలలుగా తమకు జీతాలు రాక కుటుంబ పోషణ బారంగా మారుతుందని ఈ సందర్భంగా వారు పేర్కోన్నారు.